సమావేశము – II
వాల్యూము – IV
నెం. 7

వెల : రూ. 4-00
29 నవంబర్, 2014
శనివారము,
(శక సం. 1936,
అగ్రహాయనం – 8)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | .. | 1 |
| 2. | ప్రకటన : | .. | 1 |
| | 1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి | | |
| | 2. నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74,344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి | | |
| 3. | జీరో అవర్ | .. | 1 |
| 4. | సభా కార్యక్రమము | .. | 8 |
| 5. | ప్రభుత్వ తీర్మానము: POLICY OF CATEGORIZATION OF SCHEDULED CASTES TO ENSURE EQUITABLE DISTRIBUTION OF STATUTORY BENEFITS AS PER THEIR POPULATION AND THEIR RELATIVE BACKWARDNESS AND NECESSARY AMENDMENT TO THE CONSTITUTION OF INDIA | .. | 11 |
| 6. | సభా కార్యక్రమము | .. | 12 |
| 7. | మొదటి శాసనసభ రెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక | .. | 13 |


*****

# తెలంగాణ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము : పందొమ్మిదవ రోజు)

## శనివారము, నవంబరు 29, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

10.00 ఉ.

### సభా కార్యక్రమము

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ ఇ. దయాకరరావు(పాలకుర్తి): అధ్యక్షా, ఈ రోజు అయినా మాకు న్యాయం చేయండి?

శ్రీ టి.హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్ ఏమిటంటే, ప్రతి సభ్యుడికి ఈరోజు మాట్లాడాలనే ఆలోచన వుంది. 19 మంది సభ్యులకు అవకాశం రానట్లుగా వుంది. వారికి జీరో అవర్‌లో అవకాశం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: తప్పకుండా. Announcement

### ప్రకటనలు

**1. జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి**

Re: Placing Starred, Un-Starred Questions and Short Notice Questions on the Table of the House.

MR. SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, answers to 61 Starred Questions, 6 Un-starred Questions and 6 Short Notice Questions, which were not included in the lists till 29.11.2014 are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House. **

** Printed as Vol. No. IV, Book No. 7-A

**2. నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు నిబంధన 74, 344 క్రింద నోటీసులు స్వీకరించబడి జవాబులు రాని వాటి గురించి**

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Shot Notice Questions and Notices under Rules 74 and 344, which were admitted and communicated to the Departments for which answers have not been received the Ministers concerned are directed to furnish replies directly to the Members.

Now, Zero-Hour.

(Interruptions)

I request the Members to co-operate.

### జీరో అవర్

శ్రీ సి. లక్ష్మారెడ్డి (జడ్చర్ల): అధ్యక్షా, జడ్చర్లనియోజకవర్గం నేషనల్ highway మీద వుంటుంది. మా దగ్గర కమ్యూనిటి హెల్తు సెంటరు మాత్రమే వుంది. దానిని ఏరియా ఆసుపత్రిగా 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుచున్నాను. నేషనల్ high way కాబట్టి ఏక్సిడెంట్సు అయ్యే అవకాశాలున్నాయి. గతంలో జడ్చర్లలో ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కాని, కొన్ని కారణాల వల్ల కాలేదు. ఇప్పటికైనా ట్రామా సెంటరు ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరుచున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: శ్రీ లక్ష్మారెడ్డిగారు చెప్పిన దానిని నోటు చేసుకున్నాను.

శ్రీ వేముల వీరేశం (నక్రేకల్): మొట్టమొదటగా ఈ సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తమరికి, సభకు రావడానికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రిగారికి, మీ ద్వారా నా నియోజకవర్గ

ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా నియోజకవర్గంలో అరువేల ఎకరాల్లో నిమ్మ సాగు అవుతున్నది. దాదాపు 150 కోట్లు బిజినెస్ అవుతున్నది. గత ప్రభుత్వంలో నిమ్మ మార్కెట్ ఏర్పాటు చేసినప్పటికి అది సక్రమంగా నడవలేదు. అందువలన మొత్తం రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్న పరిస్థితి వుంది. కాబట్టి గౌరవ మంత్రిగారు నిమ్మ తోట మార్కెట్‌ను ఏర్పాటు చేసి దాని గురించి కృషిచేయాలని కోరుచున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): నోటు చేసుకున్నాము, తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం): సభా అధ్యక్షులు గారికి, మొదటసారిగా మాట్లాడడానికి అవకాశం కల్పించిన సభాపతిగారికి, శాసన సభ్యులందరికి నా కృతజ్ఞతలు. నన్ను శాసనసభ్యుడిగా భారీ మెజారిటితో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందరికి తమ ద్వారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మహేశ్వరం నియోజకవర్గం హైదరాబాదు నగరానికి చేరువలో వుంది. రంగారెడ్డి జిల్లాలో అనేకమైన గవర్నమెంటు భూములు అన్ని అన్యాక్రాంతం అయ్యాయి. అస్సైన్డ్ భూములు కూడా వున్నాయి. ఇండస్ట్రీస్‌కు పనికి వచ్చే చాలా భూములున్నాయి. ఇప్పటికీ అధికారంలో వున్న వారు APIIC ద్వారా రంగారెడ్డిలోని అనేకమైన భూములను ధారాదత్తం చేసిన సంగతి తెలుసు. మామిడిపల్లిలో 2000 ఎకరాలు, బ్రాహ్మణి స్టీల్స్‌కు, దిండి కాలువకు భూములు ఇచ్చారు. దీనిని ప్రభుత్వం పరిశీలించాలి, పరిశ్రమలు ఏర్పడితే అక్కడ వున్న మాయొక్క నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశం వుంటుంది. తెలంగాణా రాష్ట్రంలో 765 కె.వి. సబ్ స్టేషన్ మహారాష్ట్రలో వార్ధా, నిజామాబాదు జిల్లాలో డిచ్‌పల్లి, రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం నియోజకవర్గానికి, కందుకూరు మండలంలోని, మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేయడం మా నియోజకవర్గ ప్రజలకు గర్వంగా వుంది. ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దీనికి ఎదురుగానే 200 కె.వి. సబ్‌స్టేషన్‌కు ప్రభుత్వం 40 ఎకరాలు కేటాయించడం జరిగింది. మహేశ్వరం, రావిరాల గ్రామాలలో 220 కేవికి ప్రభుత్వం 20 ఎకరాలు కేటాయించడం మాకు ఆనందదాయకం. మహేశ్వరంలో, ITIR గురించి, 400 కేవి సబ్ స్టేషన్‌కు 80 ఎకరాలు కేటాయించడం జరిగింది. మహేశ్వరం మండలంలో, తుక్కుగూడ, ఫ్యాబ్ సిటీలో 220 కేవి. 10 ఎకరాలలో పూర్తిచేసుకుని, ప్రారంభానికి సిద్ధంగా వుంది. ఈరోజు హైదరాబాదు లోని ఉస్మానియా, గాంధి ఆసుపత్రికి ముఖ్యమంత్రిగారు రూ.100 కోట్లు కేటాయించారు. రు.200 కోట్లు జడ్జిఖానాకు, అన్నిటికి కూడా ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకంగా వుంది. నిమ్స్‌కు 10 కోట్లు కేటాయించారు. తెలంగాణా ఉద్యోగులకు హెల్తు కార్డులు ఇచ్చారు, చాలా సంతోషం. ఆటో రిక్షాలు, ట్రాక్టర్లకు పన్ను మినహాయించడం చాలా సంతోషం. ప్రతి పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టడానికి దూరదృష్టితో ముఖ్యమంత్రిగారు, ఈటెల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మేము స్వాగతిస్తున్నాము. అంతేకాకుండా, మన హైదరాబాదు నగరంలో, రంగారెడ్డి చుట్టు ప్రక్కల వున్న రైతులకు ఏమి చేసింది. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో దళారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏలేవారు, దానిపై దృష్టిసారించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇక్కడ వున్న హైదరాబాదు నగరంలో మన స్పోర్ట్స్ సిటీ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. స్పోర్ట్స్ ఆడుకోవడానికి స్థలం లేదు. స్పోర్ట్స్ స్థలాన్ని, పెళ్లిళ్లకు ఇస్తున్నారు. మన హైదరాబాదు విషయానికి వస్తే, గౌరవ ముఖ్యమంత్రిగారు విశ్వనగరంగా తీర్చిదిద్దుదామని చెప్పడం యావత్ తెలంగాణా ప్రజలు అభినందించే విషయం. నేను శాసనసభకు కొత్త అయినా, 30 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీలో ఉండి హుడా ఛైర్మన్‌గా, మేయర్‌గా కూడా వున్నాను. ఈ శాసనసభలో కొంత మంది మాట్లాడుతూ, విశ్వనగరం ఏ విధంగా తీర్చిదిద్దుతారని అనుమానాలు, లేవనెత్తుతున్నారు. హైదరాబాదు సికిందరాబాదు కొత్తగా సైబరాబాదు ఏర్పడింది అని విమర్శలు కూడా వచ్చాయి. Hightec city ఏర్పడినప్పటి నుంచి మంచి నగరంగా పేరు వచ్చినందుకు సంతోషం. మీకు తెలుసు. Hyderabad నగరాన్ని విశ్వనగరంగా తీర్చుదిద్దుతామని చెప్పిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. హుస్సేన్‌సాగర్‌లో రసాయనాలు, వ్యర్థాలు కలుషితమైనందుకు ఒక ప్రత్యేక నాలా ద్వారా తీసివేస్తే శుభ్రంగా వుంటుందని ముఖ్యమంత్రిగారు చేసిన నిర్ణయాన్ని నేను స్వాగతిస్తున్నాను. భాగ్యనగరం ట్రస్టు, ఈ మాట నేను అంటున్నదికాదు, స్వయంగా national geography magazine, పేర్కొన్నది. 2017 వరకు Hyderabad ప్రపంచ పర్యాటకకేంద్రంగా వారి జాబితాలో చోటు చేసుకున్న ఏకైక నగరంగా పేరు దక్కించుకున్నది. అంటే, ముత్యాల నగరం అనే పేరు పొంది అద్భుతమైన చరిత్ర గల్గిన రాజధాని అని పేర్కొన్నారు. అదే సమయంలో ఈ మొత్తం 20 ప్రదేశాలలో తన పేరు వుంది. బ్రిటన్‌కు చెందిన మేల్ మెగజైన్‌లో టాప్ 7 గా వుంది. జాబితాలో 7వ స్థానంగా గుర్తించింది. నేను గర్వపడుతున్నాను. చాలా సంతోషమైన విషయం. శాసనసభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, అందరికి చాలా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: (వ్యవసాయ శాఖ మంత్రి) శ్రీ తీగల కృష్ణారెడ్డి గారు చెప్పిన విషయం నోటు చేసుకున్నాము.

శ్రీ గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్ చెఱువు): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర ఏర్పడిన తరువాత మొట్టమొదటగా నన్ను ఎన్నుకున్న నా నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖరరావుగారికి, అలాగే, మా జిల్లా మంత్రి హరిష్‌రావుగారికి, శాసనసభ్యులకు , మంత్రులకు అందరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా శాసనసభకు నన్ను పంపించి ఇక్కడ మాట్లాడే అవకాశం కల్పించిన నా నియోజకవర్గ ప్రజలందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం అనేది ఒక మిని ఇండియా. 23 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజలు అక్కడ వుంటారు . ఉత్తరప్రదేశ్, బీహారు, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒడిస్సా, మహరాష్ట్ర లాంటి రాష్ట్రాల ప్రజలు అక్కడ వుంటారు . అక్కడ ఇక్రిసాట్ అనేది వుంది. అక్కడ ఫారెనర్స్ ఓటు హక్కు కలిగి వున్నారు . మిని ఇండియాగా వున్న పటన్‌చెరు నియోజకవర్గం చాలా పెద్దది. మెదక్ జిల్లా ముఖ్యమంత్రిగారి జిల్లా అయినందుకు గర్వపడుతున్నాను. అన్నిరకాలా సహాయ సహకారాలు అందుతాయని ఆశిస్తున్నాను. ముఖ్యంగా మెట్రో రైలు మార్గం మియాపూర్ వరకే ఉంది. దానిని ఇస్నాపూర్ క్రాసు వరకు పొడగించాలి. అందువలన కార్మికులకు, ఉద్యోగస్థులకు ఉపయోగపడుతుంది..

10.15 ఉ. ఎమ్.ఎమ్.టి.ఎస్. ప్రాజెక్టు కూడా రామచంద్రపూర్ ఇక్రిసాట్‌వరకే వచ్చింది, కావున దీనిని పటాన్‌చెరువు ఇస్నాపూర్ వరకు పొడిగించాలని కోరుతున్నాను. అదేవిధంగా స్థానిక పరిశ్రమల నుంచి వచ్చే – సోషల్ రెస్పాన్సిబుల్ సిఎస్ఆర్ ఫండ్‌ను తప్పనిసరిగా చెల్లించివలసిన బాధ్యత పరిశ్రమల వారిపై ఉన్నది, ఆ ఫండ్‌ను అదే ప్రాంతంలో ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం పరిశ్రమల వారికి ఆదేశాలు ఇచ్చినట్లయితే అక్కడి ప్రాంతవాసులు, అక్కడ నష్టపోయిన ప్రజలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని మనవి చేస్తున్నాను.

పటాన్‌చెరువులో 80శాతము పరిశ్రమలు మరియు 20శాతము అగ్రికల్చర్ ఉన్నది. పటాన్‌చెరువు అంతకుముందు సంగారెడ్డిలో ఉన్నది కానీ డిలిమిటేషన్ తరువాత పటాన్‌చెరువు నియోజక వర్గంగా ఏర్పడ్డది. అక్కడ ఒక మున్సిఫ్‌కోర్టును కూడా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. గతంలో పటాన్‌చెరువు సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీస్ ద్వారా వచ్చే 75శాతము స్టాంప్ డ్యూటీ ఆదాయం అక్కడికి పోతుంది కావున సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ను పటాన్‌చెరువు హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటుచేయాలని మనవి చేస్తున్నాను. నిన్న మెదక్ జిల్లాపరిషత్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో పరిశ్రమల నుంచి వచ్చే వివిధ రకాల నీటి, గాలి కాలుష్యం వలన ఆ ప్రాంతవాసులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలు ఉండాల్సిందే, కానీ పొల్యూషన్ అరికట్టే విధంగా వాళ్లకు డైరక్షన్స్ ఇవ్వాలి. పొల్యూషన్ అధికారులు సరిగా పనిచేయడం లేదు, వారికి కట్టుదిట్టమైన ఆదేశాలు ఇచ్చి ఈ పొల్యూషన్ మీద కఠిననిర్ణయాలు తీసుకోవాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పటాన్‌చెరువు నియోజకవర్గం నుంచి, ప్రజలకు ఉన్నటువంటి సమస్యలపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: గౌరవసభ్యులు మైపాల్‌రెడ్డి గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ ఆర్. బాలకిషన్ (మానుకొండూర్): అందరికి మరొక్కసారి తెలంగాణా రాష్ట్ర శుభాకాంక్షలు అందిస్తున్నాను. ఎందుకనాగా ఈ రోజుకు ఒక చరిత్ర ఉంది. చరిత్ర, ఉద్యమంలో ఈ రోజును ప్రపంచంలోని కోట్లాది మంది ప్రజలు గుర్తుకు తెచ్చుకునే సందర్భం. తెలంగాణాలోని ప్రతి ఇంట్లో, హృదయంలో ఈ పేరు ప్రతిధ్వనిస్తుంది. ఎందుకనగా గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి "కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో" అనే ఏకైక లక్ష్యంతో సరిగ్గా ఇదే రోజు, ఇదే సమయానికి తెలంగాణా గడ్డ మీద అడుగుపెట్టి ముందుకు సాగుతున్న సందర్భాన్ని శాసనసభలో గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది.

కొందరికి కనీసం కండ్లు ఉండి కూడా చూడలేని వారి గురించి నేను మాట్లడను, కండ్లుండి తెలంగాణా అభివృద్ధి చూస్తాం అన్నవారి గురించి నేను ఒక ప్రస్తావన చేస్తాను. నిజంగా ఈ రోజు లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడినే కాదు, ఆ కృతజ్ఞత ఉండాలి, గుర్తు చేసుకోవాలి. 50 సంవత్సరముల సుదీర్ఘ పోరాటానికి తన ప్రాణాన్ని పణంగా పెట్టిన సందర్భాన్ని ఎవరు మరిచిపోతారు, ప్రపంచంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి, కానీ పోరాటాన్ని మొదలుపెట్టి ఆ విజయాన్ని కూడ కళ్లారా చూసిన నాయకుడు కేసిఆర్ గారు అనే సంగతిని గుర్తు చేసుకోవాలి, తానే కాదు, ఈ రోజు మనందరం కూడా గర్వపడాలి.

తెలంగాణా ఉద్యమంలో పాల్గొని తెలంగాణాకు విజయం చేకూర్చినటువంటి నాయకుడి గురించి నిండు శాసనసభలో మట్లాడుకోవడం అంటే నిజంగా తెలంగాణా ఆశయాన్ని, తెలంగాణా అమరులను తలుచుకోవడం, సర్వస్వం, సమస్తం తెలంగాణాను పునఃసమీక్షించుకోవడం అనే భావన అందరిలోను ఉండాలి. నాయకులు ప్రజలను ముందు నడిపించి తాము వెనుకగా ఉంటారు,

కానీ "మన కేసిఆర్ గారు తెలంగాణా ఉద్యమంలో తానే ముందు నడిచి ప్రజలను వెనుక నడిపించిన సందర్భాన్ని కూడా గుర్తుకుతెచ్చుకోవాలి", ఇంతటి మహోన్నత అవకాశాన్ని కలిపించడమే కాకుండా, ఈ రాష్ట్రసాధనలో మమ్ముల్ని కూడా భాగస్వాములను చేసి ఇంతవరకు తీసుకువచ్చిన సందర్భం.

సరిగ్గా నవంబర్29, 2009 నాడు ప్రొ. జయశంకర్ గారు అలుగునూరులో నిలబడిన సందర్భం, అక్కడ కేటిఆర్ గారు ఉన్నారు, హరీష్‌రావు గారు సిద్ధిపేటలో ఉన్నారు. మొత్తం తెలంగాణా సబ్బండ, సకల ప్రజలు ఆత్రుతగా ఎదురుచుస్తున్న సందర్భంలో, కేసిఆర్ గారు మీరు చాలా అనారోగ్యంగా ఉన్నారు, మీరు బలహీనంగా ఉన్నారు, మీ ప్రాణాలు పణంగా పెట్టడం అంటే అది తెలంగాణా ఉద్యమానికి.......

(అంతరాయం)

దయాకర్ గారు మేము ఎక్కడ తింటామో అక్కడి పాటలు పాడుతాము, ఎందుకుంటే దయాకర్ అన్నగారు మీరు ఉద్యమంలో పాల్గొన లేదు, ఉద్యమంలో పాల్గొన్న, తెలంగాణా సాధించిన నాయకుడి గురించి మాట్లాడితే మీకేందుకు అంత కండ్లమంట, నాకు ఒక విషయం గుర్తుకు వస్తుంది. ఆ రోజు కేసిఆర్ గారు దీక్ష చేపట్టినప్పుడు సంకలో డప్పు వేసుకుని కైగట్టిన రోజు

"డప్పుల ఢఢనక చూడు, కేసిఆర్ దీక్ష చూడు, కళాకారుల పాటతో కదిలే ధూం ధాం చూడు, కడుపులున్న కడుపులున్న పిండముడిగింది కనబోయే తల్లిని పోరుజేయ జల్దికనమందిరా.

నెలలు నిండని పసిగుడ్డు తల్లి కడుపులోనుండే అమ్మా నన్ను తొందరగా కనమ్మా, కెసిఆర్ దీక్షచేపట్టిండు, నేను జెండా పట్టకొంటాను అనే స్ఫూర్తిని కలిగించే రోజు ఈ రోజు. ఆయన ఆ రోజు దీక్ష పట్టుకుంటే, తన ప్రాణాలను పణంగా పెట్టకపోతే నా తెలంగాణా రాష్ట్రం అని దయాకర్ గారు ఈ రోజు ఇక్కడ కూర్చుంటారా? ఎక్కడుందుం అధ్యక్షా, ఊర్లల్లో అడుగుపెడుదమా, ఏ గడ్డ మీద అడుగు పెట్టాం, అధ్యక్షా మనము గొప్పగా బడ్జెట్‌ను పెట్టుకున్నాం. తెలంగాణా నవ నిర్మాణం కోసం వెళ్తున్న రోజుల్లో, ఆ నవ నిర్మాణం కోసం నాయకత్వం వహించిన ఆ నాయకుడి గురించి మాట్లాడుతుంటే తెలంగాణా బిడ్డలుగా మనం అందరం కూడా అభినందించాలి, మనం అందరం ఆయన స్ఫూర్తిని తలుచుకోవాలి. ఆ సందర్భం ఈ రోజు వచ్చింది కావున, నేనొక కళాకారుడిగా నాకు ఇంతటి అవకాశం వచ్చింది. మనుషులే కాదు చెట్టుపుట్టలు కూడా పొంగిపోయినాయి.

"కొండాలల్లో కోయిలమ్మా పాటా పాడుతున్నది, జై తెలంగాణా అన్నదీ, అలసిపోయిన లేడి కూన గంతులేస్తానన్నది, కాలి గజ్జె కడుతనన్నది సచ్చిపోయిన మేక పిల్ల సచ్చిపోయిన మేక పిల్ల డప్పునయితనన్నది దండోరవేస్తానన్నది అరే ఇప్పుడు ఛల్ ఇప్పుడూ అరే ఇప్పుడు పుట్టిన మేకా పిల్ల దుంకులాడుతున్నది ధూం ధాం చేస్తానన్నది. జై తెలంగాణా."

(అంతరాయం)

శ్రీ ఎమ్. గోపినాథ్ (జూబ్లీహిల్స్): అధ్యక్షా, మా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎర్రగడ్డ మున్సిపల్ డివిజన్ ఉంది. దీనిలో సుమారు 12 బస్తీలు ఉన్నాయి. ఈ 12 బస్తీల్లో సుమారుగా 20,000 మంది జనాభ నివసిస్తున్నారు. ఈ 12 బస్తీల జనాభాకు ఓటు హక్కు, టాక్స్ మొదలైనవి హైదరాబాద్‌కు సంబంధించినవిగా ఉన్నాయి. ఈ 12 బస్తీలు కూడా బాలానగర్ మండలం రంగారెడ్డి జిల్లాలోకి వెళ్లాయి. వీళ్లకు కులం, ఆదాయం, రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు అన్ని కూడా బాలానగర్ ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఇవ్వడం జరిగింది. కానీ వీరు హౌస్ నెంబర్లు హైదరాబాద్ సిటీలో ఉండటం వల్ల వీళ్లకు ఎంప్లాయిమెంట్ కార్డ్ గానీ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్ లోన్స్ గానీ, ఫైనాన్స్ కార్పోరేషన్ లోన్స్ కానీ రావడం లేదు. వీరి సర్టిఫికెట్‌లు చూసి అధికారులు మీరు రంగారెడ్డి వారు కనుక మీకు హైదరాబాద్‌లో ఎటువంటి లోన్లు రావని చెబుతున్నారు. ఇంటి నెంబర్ చూసి రంగారెడ్డి జిల్లా అధికారులు ఈ ప్రజలను హైదరాబాద్ వారని అంటున్నారు, హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్‌కి వెళితే సర్టిఫికెట్ చూసి వీరిని రంగారెడ్డి జిల్లాకి చెందిన వారని అంటున్నారు. దీని వలన ఈ బస్తీల ప్రజలు దాదాపు 25,000 మంది ఇబ్బందులు పడుతున్నారు, కావున దీనిని అమీర్‌పేట ఎమ్మార్వో ఆఫీస్‌కు మారిస్తే వీరందరికిన్యాయం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి): గౌరవసభ్యులు గోపినాథ్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. రంగారెడ్డి జిల్లా గురించి ఏదైతే చెప్పారో ఆ విషయం గురించి తప్పకుండా న్యాయం చేస్తాము.

శ్రీ ఆర్. వెంకట్ రెడ్డి (పాలేరు): రాష్ట్రంలో అనేక మంది బోదకాలు వ్యాధిగ్రస్తులున్నారు. ఖమ్మం జిల్లాలోనే దాదాపు 20,000 మందికి పైగా ఉన్నారు. ప్రక్క జిల్లా వరంగల్ లోని మరిపెడలో అనేకమంది ఉండటం జరిగింది. అదేవిధంగా నా నియోజకవర్గంలో కాసనపాడు, తిరుమలాయ పాలెం, కుసుమంచి ఇంచుమించు ఖమ్మం జిల్లాలోని అనేక గ్రామాల్లో ఈ బోధకాలు వ్యాధిగ్రస్తులున్నారు. ఇది దోమకాటు వలన వస్తుందని సంబంధిత మెడికల్ ఆఫీసర్స్ చెబుతున్నారు. కావున

ఈ దోమలను ఏ విధంగా నియంత్రించాలనే విషయంపైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు స్పందించాలని కోరుకుంటున్నాను. కాసన్‌పాడు అదేవిధంగా వీరందరి కాళ్లు లావుగా మారడం వలనవారు ఏ పని చేసే పరిస్థితిలోలేరు కావున, వీరిందరికి హ్యాండిక్యాప్ సర్టిఫికెట్‌లు ఇచ్చి, తెలంగాణా రాష్ట్రంలో అయినా బోధకాలు వ్యాధిగ్రస్తులందరికి హ్యాండిక్యాప్ పెన్షన్‌లు ఇవ్వాలని వైద్యశాఖ మంత్రిగారిని మరియు ముఖ్యంగా మంత్రి హరీష్‌రావుగారిని కోరుకుంటున్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి మంత్రిగారు వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ డా. టి.రాజయ్య (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి): గౌరవ శాసనసభ్యులు వెంకట్ రెడ్డి గారు చెప్పిన విషయం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తం అయ్యింది. దోమకాటు వలన వచ్చే మలేరియా, డెంగు, చికెన్ గున్యా, ఫైలేరియాసిస్ మొదలైన వాటి నివారణకు చర్యలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా ఫాగింగ్, స్ప్రే చేయడం మరియు అనేక చర్యలు చేపట్టడం జరిగింది. ఇది ప్రాణాపాయకరమైనదేమీ కాదు కానీ ఫిజికల్‌గా కొంత సమస్య ఉంటుంది. గతంలో ఫైలేరియాసిస్ ఉన్నవారికి పెన్షన్‌లు ఇచ్చిన మాట వాస్తవమే, కానీ సదరం సాఫ్ట్‌వేర్‌లో పొందుపరిచిన నియామావళిలో ఫైలేరియాసిస్‌కు సంబంధించిన లేదు, గతంలో యాక్సిడెంట్ అయి కాలు లేదా చేయి విరిగిపోయినప్పుడు గానీ, ఆ సమయంలోనే కట్టు కట్టుకొని ఉన్నప్పుడు గానీ, సపోర్ట్‌తో నడిచేటపుడు గానీ ఫోటో దిగి సంవత్సరము తరువాత నార్మల్ అయిన తరువాత ఆ ఫోటో పెట్టే పెన్షన్స్ తీసుకునే కార్యక్రమాలు జరిగాయి.

ఒకవేళ ఫిజికల్‌గా హ్యాండిక్యాప్ అయితే మాత్రం తప్పకుండా పరిగణలోకి తీసుకోనే అవకాశం ఉంటుంది, ఆ విషయాన్ని డాక్టర్‌లు నిర్ధారించవలసి ఉంటుంది. ఆ రకంగా ఆర్డర్స్ కూడా జారీ చేస్తాం. వారు చెప్పిన విధంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఈ ఫైలేరియాసిస్ అధికంగా ఉన్నది, ఇది ఫైలేరియాసిస్ స్థాయి నుంచి ఎలిఫెంటాసిస్ స్థాయికి వెళ్తే ఆ దిశగా ఆలోచించే అవకాశం ఉంది. ఇప్పటివరకు దోమకాటు వలన వచ్చే మలేరియా, డెంగు, చికెన్ గున్యా మొదలైన వ్యాధుల వలన ఎటువంటి మరణాలు సంభవించలేదు, అదేవిధంగా దోమకాటు వలన వచ్చే వ్యాధులపైన ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): తెలంగాణా రాష్ట్ర ప్రక్రియ ముగిసిన తరువాత పోలీస్ శాఖలో పనిచేస్తున్న అనేక సిఆర్‌పిఫ్ గాని ఇతర అనేక పోలీస్ సిబ్బందిని ఏకతాటి మీదకు తెస్తానని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఈ సమావేశాలలో బిల్లు కూడా తెస్తామని చెప్పారు. సిఆర్‌పిఎఫ్ కావచ్చు, అన్నింటిని కూడా ఏకపోలీస్ వ్యవస్థగా తమిళనాడు, ఢిల్లీ, హర్యానాలలో అధ్యయనం చేసి రిపోర్ట్ తీసుకుని వచ్చి దాని ఆధారంగా పోలీస్ వ్యవస్థను ఏకఛత్రాధిపత్యంలోకి తీసుకువచ్చి, స్పెషల్ పోలీస్‌కు మరియు ఇతర పోలీస్‌లకు మధ్య ఉన్న వివక్షతను తొలగిస్తాం అని చెప్పారు. స్పెషల్ పోలీస్‌కు ఒక విధానం, రిజర్వ్‌డ్ పోలీసులకు ఒక విధానం మరియు ఇతర పోలీస్‌లకు ఒక విధానం ఉన్నది, ఈ విధంగా ఉన్న రకరకాల విధానాలను నిర్మూలిస్తాం అని చెప్పారు.

**10.30 ఉ.** సివిల్ పోలీసులకు ఒక విధానం, రిజర్వ్ పోలీసులకు ఒక విధానం ఉంది, స్పెషల్ పోలీసులకు ఒక విధానం ఉంది. పోలీసు వ్యవస్థలో పని చేస్తున్న వారికి రకరాల విధానాలున్నాయి. పోలీసు వ్యవస్థలో హోమ్ గార్డ్స్ గత 50 సంవత్సరాలుగా దేశానికి, రాష్ట్రానికి సేవ చేస్తున్నారు. పోలీసు సిబ్బందితో సమానంగా హోమ్‌గార్డ్స్ సేవలు అందిస్తున్నారు. వారికి ఆదివారం నాడు కూడా సెలవు ఉండదు. ఆదివారం నాడు పనిచేస్తేనే వారికి జీతం ఇస్తారు. కిరాణ షాపులో పనిచేసే వారికి కూడా ఆదివారం సెలవు ఇస్తారు. కాని వారికి పిఎఫ్ ఉండదు, బస్ సౌకర్యం ఉండదు. మహిళలకు సంబంధించి ప్రయివేటు సెక్టారులో పని చేస్తున్న వారికి ప్రసూతి సెలవులు చట్టబద్ధంగా ఉంటాయి. కనీసం కార్మికులకు ఉండే హక్కులు కూడా హోమ్ గార్డ్స్‌కు ఉండవు. గత ప్రభుత్వంలో వారికి సంబంధించి కౌముది కమిటీ వేసింది. వారు రిపోర్టు కూడా ఇచ్చారు. దాని ఆధారంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ఉంది. పోలీసులకు రూ.40000 వరకు జీతం వస్తుంది, కాని కానిస్టేబుల్స్‌కు, హోమ్‌గార్డ్స్‌కు రూ.9000 జీతం కూడా రావడం లేదు. వారి జీతాలు పెంచవలసిన అవసరం ఉంది. ఐదు సంవత్సరాలు పని చేసిన హోమ్‌గార్డ్స్‌కు, కానిస్టేబుల్స్‌కు పదోన్నతి కల్పించాలి, మహిళా హోమ్ గార్డ్స్‌కు ప్రసూతి సెలవులు ఇవ్వాలి. డ్యూటీలో మరణించిన హోమ్‌గార్డ్స్‌కు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. వారికి ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వారందరినీ పోలీసు డిపార్ట్‌మెంట్ క్రిందకు తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. హోమ్ గార్డ్స్ విషయంలో జీతాల పెంపుదల గురించి చర్చిస్తున్నాము. తప్పకుండా వారికి న్యాయం చేస్తాము.

جناب جعفر حسین (Jenab Jaffar Hussain): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ نظام کی ملٹری کے ایکس سروس مین کو کچہری لائنس جو سی گارڈس و یوسف گوڑہ لائین میں کوارٹرس دیے گئے تھے۔ سالار جنگ مرحوم ایک زمانے کی جمعہ جمعہ کے بعد کئی مرتبہ دھرنے پر بھی بیٹھے اس کے بعد وائی ایس راج شیکھر ریڈی صاحب کے دور میں ایک جی او جاری کیا گیا کہ ان لوگوں کے جتنے گھر ہیں ان کو regularize کیا جائے۔ اس کے ساتھ ساتھ تمام گھر والوں نے حکومت کو regularization کے تحت payment کر دیا مگر کئی گھر آج تک registration نہیں ہوئے ہیں تو میرا آپ کے ذریعہ حکومت سے مطالبہ ہے کہ جلد سے جلد ان گھروں کا registration کروا کر ان کو بحال کروانا چاہئے۔ اس کے ساتھ ساتھ کچہری لائنس کے بازو میں جو ملٹری کا ایریا ہے ملٹری والے ہمیشہ ان گھر والوں کو repair کرنے بھی نہیں دیتے تو ایسی صورت میں آپ ملٹری ایریا کے پاس رہنے والے یہ غریب لوگ جو ایکس سروس مین ہیں ان کو نہ صرف گھر کا registration کروائے بلکہ ان کو گھر بنانے کا permission بھی دیا جائے۔ شکریہ۔

سری پوچارم سرینواس ریڈی (Sri Pocharam Srinivas Reddy): جناب جعفر صاحب نے جو کہا اس کو نوٹ کرلیا گیا ہے۔

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణపేట): అధ్యక్షా, 11వ తేదీన పాలమూరు ఎత్తిపోతల పథకం మీద ఒక ప్రశ్న వేశాము. ఇది చాలా సీరియస్ ప్రాబ్లమ్. కృష్ణా వాటర్ జూరాల నుండి తీసుకుని 10 లక్షల ఎకరాలకు మనం సాగునీరు ఇవ్వాలని ఒక ప్రతిపాదన వచ్చింది. దానిలో 7 లక్షల ఎకరాలు పాలమూరు జిల్లాలో, 2 లక్షల 70 వేల ఎకరాలు రంగారెడ్డి జిల్లాలో, 30 వేల ఎకరాలు నల్గొండ జిల్లాలో సాగునీరు ఇవ్వాలని ప్రతిపాదన చేశారు. ఇది మూడు స్టేజీలలో ఉంది. మొదటి స్టేజిలో 70 టిఎమ్‌సి నీరు తీసుకురావాలని చెబుతున్నారు. కాకపోతే కోయిలకొండ మండలంలో 70 టిఎమ్‌సిలు ఒక రిజర్వాయర్ పెట్టి తీసుకురావాలని చెబుతున్నారు.రెండవ స్టేజి గండేడు మండలంలో 35టిఎమ్‌సిలకు, మూడవ స్టేజిలో షాద్‌నగర్ దగ్గర లక్ష్మీదేవ్ పల్లిలో10 టిఎమ్‌సిలకు రిజర్వాయర్స్ కట్టాలని చెబుతున్నారు. కోయిల కొండ మండలం నారాయణపేట నియోజక వర్గంలోకి వస్తుంది. 70 టిఎమ్‌సిల వాటర్ కోసం కోయిల కొండ మండలంలో 20 గ్రామాలు పోతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలో మద్దూరు మండలంలో 13 గ్రామాలు, పాలమూరులో ఒక గ్రామం మొత్తం 34 గ్రామాలు మునిగిపోతున్నాయి. 61 వేల మంది ప్రజలు నిరాశ్రయులవుతారు. దాని వల్ల మా మండలంలోని గ్రామాలు మొత్తం మునిగి పోయే పరిస్థితి ఉంది. ఎత్తిపోతల పథకానికి మేము వ్యతిరేకం కాదు. నీళ్లు కావాలి, పాలమూరు జిల్లా సస్యశ్యామలం కావాలి. ఈ డిజైన్‌ను పరిశీలించి 70 టిఎమ్‌సిలకు కోయిల కొండ మండలంలో ఒక రిజర్వాయర్ పెట్టి, మరల 35 టిఎమ్‌సిలకు గండేడులో పెట్టి, లక్ష్మీదేవ్ పల్లిలో 10 టిఎమ్‌సిలకు మొత్తం కలిపి 115 టిఎమ్‌సిలు అవుతుంది. మనకు కావలసింది 70 టిఎమ్‌సిలు కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు దానిని తక్కువ టిఎమ్‌సిలకు ప్లాన్ చేసి వర్క్ చేపట్టాలని ఆందోళన చేశారు, ఆ విధంగా వారు కలెక్టరుకు రిప్రజంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఆ రిప్రజంటేషన్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కూడా సబ్‌మిట్ చేస్తాను. Instead of bigger Reservoir 10 టిఎమ్‌సి చొప్పున కడితే ఎక్కువ మంది నిరాశ్రయులు కారు. దీనికి గవర్నమెంట్ రేటు కూడా తక్కువ అవుతుంది. 40 వేల ఎకరాలు మునిగిపోతే కంపెన్సేషన్ కూడా ఇవ్వవలసి వస్తుంది. కాబట్టి ఆర్‌డీ భీమా శాంక్షన్ ప్రాజెక్ట్ ఉంది కాబట్టి 8 టిఎమ్‌సిలు మిగిలిపోతాయని ఏవైతే అన్నారో దానికి ఆర్‌డీ ఒక జీఓ వచ్చింది. దానికి సంబంధించి కన్‌స్ట్రక్షన్ కోసం రూ.130 కోట్లు గవర్నమెంట్ ఇచ్చిన శాంక్షన్ ఆర్డర్ కూడా ఉంది. దానిని టేకప్ చేస్తే ఊళ్లు మునిగిపోకుండా ఉంటాయి. ఈ విషయంలో ముంపు గ్రామాలను సందర్శించి వారి అభిప్రాయాలు తీసుకుంటే బాగుంటుంది. మా ప్రజాప్రతినిధులను మీటింగుకు పిలిచి సాధ్యాసాధ్యాలను చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. శేఖర్ రెడ్డి (భువనగిరి): ఈ చట్ట సభలోకి రావడానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి, నా నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. మా నియోజక వర్గంలో నిమ్స్ హాస్పిటల్‌కు 2005లో శంఖుస్థాపన చేశారు. 8ఎకరాల స్థలంలో 8 లక్షల ఎస్‌ఎఫ్‌టి కట్టి, 2009లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఓపెన్ చేయడం జరిగింది. 15 రోజులలో ఓపి మొదలు పెడతామన్నారు. దానికి సంబంధించి ఇప్పటి వరకు నిధులు రాలేదు. మా నియోజక వర్గ ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. అలాగే సాగునీటి కోసం నియోజక వర్గ రైతులంతా ఎదురు చూస్తున్నారు. అక్కడ ఒక ప్రాజెక్ట్ పది సంవత్సరాల క్రింద మొదలైంది. ఇవన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. ఎంత త్వరగా కంప్లీట్ చేస్తే అంత బాగుంటుంది. భువనగిరి నియోజక వర్గంలో మార్కెట్ యార్డ్ లేదు. దానికి భూ సేకరణ జరిగినట్లు తెలిసింది. దానిని కూడా త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: భువనగిరి శాసనసభ్యుడు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ పాయం వేంకటేశ్వర్లు (పినపాక): తెలంగాణా రాష్ట్రసాధనలో తెలంగాణా రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమాలలో, పోరాటాలలో అన్ని పార్టీల ప్రజలతోపాటు జర్నలిస్టులు కూడా ప్రముఖపాత్ర పోషించారు. వారి కృషి మరచిపోలేనిది. తెలంగాణా రాష్ట్రం రావాలని ప్రజలందరూ నినదిస్తున్న సందర్భంలో, జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని లాఠీలను కూడా లెక్క చేయకుండా కాళ్లకు, చేతులకు గాయాలు చేసుకున్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారు కూడా తమ వంతు పాత్ర పోషించారు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వం జర్నలిస్టులకు కూడా ఇంటిస్థలంతోపాటు,

ఇంటి నిర్మాణం కూడా ప్రభుత్వమే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్నః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను.

శ్రీ మర్రి జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఎన్నికైనందుకు నా నియోజక వర్గ ప్రజలకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. నాగర్‌కర్నూల్‌లో 150 పడకల ఏరియా ఆసుపత్రి ఉంది. కాని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అది అధ్వాన్న పరిస్థితిలో ఉంది. వర్షం పడితే మొత్తం కారుతుంది. దానిని ఉప ముఖ్యమంత్రిగారు కూడా సందర్శించడం జరిగింది. దాని మీద మంత్రిగారు ప్రత్యేక దృష్టి పెట్టి ఆ హాస్పిటల్‌ను ఎలాగైనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మంత్రిగారు ప్రత్యేక దృష్టిపెట్టి త్వరగా చేస్తే బాగుంటుంది.

డా. టి. రాజయ్యః నేను పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా నాగర్‌కర్నూల్‌లోని ఏరియా హాస్పిటల్‌ను సందర్శించడం జరిగింది. అక్కడున్న స్థితిగతులను సమీక్ష చేయడం జరిగింది. ఈ రోజు వైద్య విధాన పరిషత్ క్రింద ఉన్న ఆసుపత్రి కోసం రూ.74 కోట్లు కేటాయించడం జరిగింది. నాగర్ కర్నూల్ ఆసుపత్రికి సంబంధించి సరైన ప్రపోజల్సుతో వస్తే అక్కడ అన్ని పనులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీమతి ఎస్.పద్మావతి (కోదాడ): అధ్యక్షా, అందరికీ నమస్కారం . ఇంతకుముందు రసమయి బాలకిషన్‌గారు మాట్లాడారు. వారికి దేవుని దయ ఉంది. వారు మంచి కళాకారుడు. అందరికీ ఆ విద్య రాదు. I am very happy that he has got very good art. ఈ సందర్భంగా వారు ఏదైతే ప్రస్తావన చేశారో, దానికి సంబంధించి నాకు బాధ కలిగింది. అది నేను చెబుతాను. తెలంగాణా రాకపోతే, తెలంగాణా బిడ్డగా బయటకు రాలేనని రసమయి బాల కిషన్‌గారు చెప్పారు. కాని సోనియా అమ్మగా తాను చనిపోయినా ఫరవాలేదు, తెలంగాణా రాష్ట్రం అనే బిడ్డకు జన్మనిస్తానని తెలంగాణా రాష్ట్రం ఇచ్చారు. తెలంగాణా రాష్ట్రం అనే బిడ్డకు జన్మను ఇవ్వడాన్ని వారు మరచిపోవడం చాలా బాధగా ఉంది. నేను మీలాగా చెప్పలేను. ఈ రోజు అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు. ఎన్ని సంవత్సరాలైనా సరే నా తల్లి, నా మాతృభూమి అని అంటారు. ఈ బిడ్డకు జన్మనివ్వడానికి అందరూ తోడ్పడ్డారు. ఎంత అవమానమైనా సరే, తాను చనిపోయినా సరే తెలంగాణా రాష్ట్రం అనే బిడ్డకు జన్మనిస్తానని సోనియా అమ్మ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది. మా అందరి తరపున కృతజ్ఞతలు చెబుతున్నాను. For a minute, if you put politics aside, it is the character of ours... మనం అందరం పబ్లిక్ రిప్రజెంటేటీవ్స్‌ను అధ్యక్షా. వారిని మీరందరూ రోజూ పొగిడినా మీ స్థాయి పెరుగుతుంది కాని తరగదు. At least, to build up the character of Telangana people, as public representative we should remember her here everyday. I, on behalf of Telangana people, I thank Smt. Sonia Gandhi. ఈరోజు చివరి రోజు కాబట్టి తనకు కృతజ్ఞతలు చెప్పుకునే అవకాశం ఇచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.టి. రాజయ్య : అధక్షా, పద్మావతి గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈరోజు మన పెద్దలు కేసీఆర్ గారు తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, కుటుంబ సభ్యులతో కలసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. దానికంటే ముఖ్యంగా సోనియా గాంధీ గారు పుట్టిన రోజున తెలంగాణా ప్రకటించారు. ముందే కనుక తెలంగాణా ఇచ్చినట్లయితే ఈ పిల్లలందరూ చనిపోయే వారు కాదు కదా. తప్పకుండా ఆ విషయాన్ని కూడా గుర్తుచేసుకోవాలి. సోనియా గాంధీ గారి మీద మాకు కూడా విశ్వాసం ఉంది, కృతజ్ఞతాభావంతో ఉన్నాం. కేసీఆర్ చచ్చుడో, తెలంగాణా వచ్చుడో అన్న నినాదంతో నవంబర్‌లో దీక్షా దివస్‌ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. త్యాగాల పునాదులతో తెలంగాణా రాష్ట్రాన్ని సాధించాలనే లక్ష్యంతో దిశ నిర్దేశించి తెలంగాణకు బాటలు వేసిన గొప్ప రోజు. ఇచ్చిన వారిని మరచిపోము. ఒక్క మాట మాత్రం చెప్పదలచుకున్నాను. **

10.45 ఉ.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. According to BAC...... even after Appropriation Bill ......

(INTERRUPTIONS)

Please take your seats.

శ్రీ జూపల్లి కృష్ణారావు (కొల్లాపూర్) : అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినది. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించినది. 1985వ సంవత్సరంలో అనాటి ముఖ్యమంత్రి గారు, శ్రీశైలం ముంపు గ్రామాలకు సంబంధించి నిర్వాసితులైన కుటుంబాలను ఆదుకోవాలని, విద్యార్హత ఉన్న వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, జీఓ 98ను జారీ చేయడం జరిగింది. ఇప్పటికి 29 సంవత్సరాలు అవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టుకి సంబంధించి కర్నూలు జిల్లా వారికి ఉద్యోగాలివ్వడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా ఆకలి జిల్లా, వలసల జిల్లా, ఆత్మహత్యల జిల్లా. జీఓ జారీ చేసి

** Expnged as ordered by the Chair.

29 సంవత్సరాలు అయ్యింది. చాలా మంది అర్హత కలిగిన వారు ఇప్పటికే చనిపోవడం జరిగింది. ఇంకొంత మంది రిటైర్ అయ్యారు. వయసు దాటిపోయింది. మిగిలిపోయిన వారిలో అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నాను.

(అంతరాయం)

సంపత్! ఇది పాలమూరు జిల్లా సమస్య అయ్యా బాబు.

అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని నేను కోరేది ఏమిటంటే, కొందరికి గత సంవత్సరం లష్కర్ పోస్టులనిచ్చారు. ప్రభుత్వోద్యోగాలిస్తామని లష్కర్ పోస్టులిచ్చారు. లష్కర్ పోస్టులిచ్చి వారిని తరిమేసారు. కర్నూలు జిల్లా వాళ్లకి మాత్రం ఉద్యోగాలను పర్మినెంట్ చేసే కార్యక్రమం చేస్తున్నారు, మహబూబ్‌నగర్ జిల్లా వారిని వాపసు పంపిస్తున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. అదే విధంగా మిగిలిన వాళ్లకు గ్రామ సెక్రటరీ పోస్టులు, వీఆర్ఓ పోస్టులు ఇవ్వాలని, అందుకు సంబంధించి ప్రత్యేక జీఓ ఇచ్చి ఆ నిర్వాసితులను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడారు. సోనియా గాంధీ గారికి మా ముఖ్యమంత్రి గారు కృతజ్ఞతలు తెలిపారు. మేము కూడా కృతజ్ఞతలు చెబుతాము. వారిపైన మాకు నూరు శాతం విశ్వాసం ఉంది. వారిని అవమానపరచడం లేదు. తెలంగాణా విషయంలో సోనియా గాంధీ గారి పాత్ర ఉంది, మీ పాత్ర లేదు. అది మా బాధ. మీకు ప్రేమ ఎక్కడుంది, ఆనాటి మంత్రులకు ప్రేమ ఎక్కడుంది? ఆనాటి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు ప్రేమ ఎక్కడుంది? ఆ మాటను మనవిచేస్తున్నాను. దానికి సిగ్గుపడాలి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు జూపల్లి కృష్ణారావు గారు 1985లో జీఓ 95ను విడుదల చేశారని చెప్పారు. అది చాలా ముఖ్యమైన సమస్య. ఎంతోకాలంగా మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డలు ఇబ్బంది పడుతున్నారు. తమ్ముడూ సంపత్ ! మీ ఉద్యోగాల గురించి చెబుతున్నాను బిడ్డా. ఆలంపూర్ నియోజకవర్గం సభ్యులు ఈ విషయం గురించి నిన్న అడగడం జరిగింది. అదే విషయాన్ని జూపల్లి కృష్ణారావు గారు అడిగారు. ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు, కర్నూలు జిల్లా ముంపు ప్రాంతాల వారికోసం, ప్రత్యేకంగా జీఓ ఇచ్చి అక్కడి ప్రాంతంలోని వారికే ఉద్యోగాలిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లావారిని మాత్రం గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, ఆ జిల్లా బిడ్డలు ఉద్యోగాల కోసం చెప్పులు అరిగేలా తిరిగి చనిపోయారు, ముసలివారైపోయారు. ఈ అంశం చాలా ప్రధానమైన అంశం. జూపల్లి కృష్ణారావు గారి ఆవేదనను అర్థం చేసుకున్నాము. త్వరలో దీనిపై సమావేశాన్ని ఏర్పాటు చేసి మహబూబ్‌నగర్ జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వాసితులెవరైతే ఉన్నారో, వారిని, ప్రత్యేక దృష్టితో ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని మనవిచేస్తున్నాను.

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.55 PM)

10.45 ఉ. (స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ. 11.55కు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

MR.SPEAKER: Please resume your seats.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, మిషన్ కాకతీయ మీద లఘు చర్చ తీసుకుందాం సార్.

MR.SPEAKER: O.K. Zero Hour is over. Now, I will take up Short Discussion on Mission Kakatiya.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం దగ్గరికి వచ్చి ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడిన అంశంపై ఒక క్లారిఫికేషన్ చెప్పేందుకు వారికి అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: Zero Hour is over. మీరు కూర్చోండి. ఒక్కరికి మాత్రమే అవకాశమిస్తాను.

(ఈ దశలో టి.డి.పి సభ్యులు జీరో అవర్‌ను కొనసాగించాలని వారి స్థానాల వద్ద నిలబడి కోరసాగారు)

MR.SPEAKER: Dayakar Rao Garu, please take your seat. I request all the Members to please co-operate. Yes, I have allowed Mr. Mallu Bhatti Vikramarka Garu.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన మొట్టమొదటి అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావడం కోసం పెద్ద మనసుతో సభలో ఉండే సభ్యులందరూ సహకరించమని చేసిన విజ్ఞప్తిని మన్నించి విశాలమైన ఈ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సహకరించిన విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా ఈ సభలో ఉన్న వాళ్లందరికీ తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా ప్రభుత్వంలో

ఉన్న వారందరికీ తెలియజేస్తున్నాను. ఇంతగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీకి సంబంధించిన అధినాయకురాలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి మూల కారణమైన నాయకురాలు గురించి ఆ విధంగా మాట్లాడటం భావ్యం కాదు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కారణమై, ఈ రాష్ట్ర శాసనసభలో గౌరవ సభాపతిగా మీరు కూర్చోవడానికి కారణమైన నాయకురాలు గురించి ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారు నిందాపూర్వకంగా మాట్లాడటం నిజంగా చాలా బాధాకరమైన అంశంగా నేను భావిస్తున్నాను. నాతోబాటు బహుశా తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని పోరాటం చేసిన లక్షలాది మంది హృదయాలలో కూడా సోనియాగాంధీ గారు ఉన్నారు. ఇవ్వాళ సోనియా గాంధీ గారిని నిందాపూర్వకంగా మాట్లాడినందుకు లక్షలాధి మంది హృదయాలు కూడా బాధ పడ్డాయి. ఎవరైనా బాధ పడలేదంటే అది కేవలం తెలంగాణ ఏర్పాటు వద్దని కోరుకున్న వారెవరైనా ఉంటే తప్ప మిగతా వారందరూ సోనియాగాంధీ గారిని నిందాపూర్వకంగా మాట్లాడినందుకు తప్పనిసరిగా ఆవేదన చెందుతారు.

గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మా నాయకురాలు గురించి ఒక మాట అన్నారు. మా అధినేత గొప్ప నాయకురాలు. సోనియాగాంధీ గారు కాంగ్రెస్ పార్టీ ఒక ప్రాంతంలో మరణిస్తున్నప్పటికీ తెలంగాణ అనేటటువంటి బిడ్డకు జన్మనివ్వాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. తెలంగాణ బిడ్డ రావాలి, బ్రతకాలి, బాగా ఎదగాలనే ఉద్దేశంతో చివరికి వారి ప్రాణాన్ని సైతం పార్టీ సేవకు అంకితమిచ్చారు. వారు పార్టీని కూడా ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మా అధినాయకురాలి గురించి మాట్లాడే పద్ధతి ఇదేనా అని అడుగుతున్నాను.

**12.00 మ.** సోనియగాంధిగారు గొప్ప మనసుతో ఇచ్చారన్నారు తప్ప వేరే కాదు. ఈ బిడ్డ రావాలి, బతకాలి, బాగా ఎదగాలి అని చివరకు ప్రాణంగా చూసుకుంటారు. అటువంటి పార్టీని ఫణంగా పెట్టి ఇచ్చిన అధినాయకురాలు గురించి మీరు మాట్లాడే మాటలు ఇవేనా? ఇదేనా గౌరవము, ఇదేనా కృతజ్ఞత...

(అంతరాయం)

ఈ సందర్భంలో నేను ఏమీ నిందించడం లేదు.

శ్రీ టి.హరీష్‌రావు: శ్రీమతి సోనియా గాంధిగారి పట్ల అపారమైన గౌరవం వుంది.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు: ఒక విషయం గుర్తు చేయదలచుకున్నాను.. ఈ సందర్భంలో నాకు ఒక చిన్న విషయం గుర్తుకు వస్తున్నది. మహాభారతంలో యుద్ధంలో విజయం సాధించిన తరువాత పాండవులు....

( అంతరాయం )

నిందాపూర్వకమైన మాట ఒకటి కూడా మాట్లాడలేదు. దయచేసి, మీరు ఒపిక పట్టండి? ఎవరినీ నిందించడము లేదు. శ్రీ కృష్ణుడు, విజయం తరువాత పాండవులను పిలిచి చెప్పాడు అధ్యక్షా. ద్వారక మునిగిపోతున్నది, మనకు సంబంధించిన ప్రజానీకం, బంధువులు అంతా మునిగి పోతున్నారు వారిని కాపాడి తీసుకురండని చెప్పారు. పాండవులు అక్కడికి వెళ్లి, వారందరిని తీసుకుని, సకల సైన్యంతో తీసుకుని తిరిగి వస్తూ వుంటె, మార్గమధ్యంలో ఆనాడు వ్యాపారం చేసుకునే దారి దోపిడి దొంగలు పట్టుకుని తీసుకెళ్లి.....

(అంతరాయం)

ఈ విజయాన్ని, దీని వెనుక వుండి నడిపించిన శ్రీకృష్ణ పరమాత్ముడు వున్నాడు అనే విషయాన్ని మరచిపోయారు. మాది విజయం అనుకుని, ఆపాదించుకుని గర్వంగా మాట్లాడారు. తరువాత, తప్పు అయింది మహాప్రభో అన్నారు. ఈ సందర్భంలో మీరు సాధించిన విజయాలు, తెలంగాణా తెచ్చుకున్నామనే విజయం. ఆనాడు శ్రీకృష్ణుడు విజయం సాధించి పెట్టారు. అలాగే సోనియాగాంధిగారు దయతో, ఈ తెలంగాణాను ఇచ్చింది తప్ప,

మిస్టర్ స్పీకర్: సబ్జెకు చెప్పండి.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు: ఆ విజయాలన్ని మీవని ఎంచుకుంటె, చాలా పొరపాటు. సోనియాగాంధిగారు లేకపోతే, ఇది నిజం అయ్యేది కాదు . ఈ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యేది కాదు అని చెప్పడానికి మీ దృష్టికి తెస్తున్నాను. ఈ సందర్భంలో విషయాలు అన్ని చెప్పుతూ, వారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా మించి పోయింది లేదు. ఈ తెలంగాణా ప్రజానీకం కోరిన టువంటి రాష్ట్రాన్ని ఇచ్చిన అధినాయకురాలు, దేవతగా రాష్ట్రంలో ప్రజానీకం కొలిచే సోనియా గాంధీ గురించి మీరు మాట్లాడిన మాటలను దయచేసి, విరమించు కోండి. గొప్ప మనసుతో దీనిని క్షమాపణ చెప్పండి. కనీసం విరమించుకోవలసిన ఆలోచన వుందని ఈ సభకు తెలియచేయాలి. దీనిపై తప్పనిసరిగా చెప్పాలి. ఒక వేళ ఆరకంగా చెప్పకపోతే మీ పార్టీ స్టాండు కూడా అదే అనుకుంటాము.

డా. టి. రాజయ్య: అధ్యక్షా, శ్రీమతి సోనియా గాంధి అంటే మాకు ఎనలేని గౌరవం వుంది. వైఎస్, రాజశేఖర్‌రెడ్డి, నేను కాంగ్రెసు పార్టీలో వున్నప్పుడు నాకు అడగకుండానే టికెట్ ఇచ్చారు. ఏనాడు మరచిపోలేదు. దాదాపు 9 సంవత్సరాలు తెలంగాణా రాష్ట్రం సాధన

కోసం ప్రజాస్వామ్య ఉద్యమం చేసి రాజ్యాంగ వరంగా, న్యాయబద్ధంగా ఆర్టికిల్ 3 ప్రకారంగా సాధించాలని, అనేక ఉద్యమాలు చేసినప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోతే కేసిఆర్. చచ్చుడో, తెలంగాణ తెచ్చుడో అనే నినాదంతో నవంబరు 29న అంటే ఇదే రోజున దీక్షకు పూనారు . ఏవిధంగా అప్రజాస్వామికంగా ఆనాడు త్యాగాల పునాదుల మీద తెలంగాణా రాష్ట్రాన్ని సాధించాలని దీక్ష చేసినప్పుడు, అవిధంగా అణచిచేసినప్పుడు, కాకతీయ మెడికల్ కళాశాలలో నిరసనగా సహచర డాక్టర్లు ఉద్యమం చేస్తుంటే, అధికారంలో, కాంగ్రెసు పార్టీలో వుండి, మొట్టమొదట జై తెలంగాణ అన్న నాయకుణ్ణి నేను. ఆనాటి నుంచి అధికారంలో , కాంగ్రెసు పార్టీలో ఉన్నప్పటికి, డిసెంబరు 9 తారీఖు సోనియా గాంధి పుట్టిన రోజున రాష్ట్ర ప్రక్రియ మొదలు అయిందని ప్రకటించినప్పుడు, దాదాపు 2 సంవత్సరాలు , భారత దేశ చరిత్రలో ఏ నాయకురాలు చేయని విధంగా సోనియా గాంధీ గారు చేశారు. తెలంగాణ ప్రకటించాలని రెండు సంవత్సరాలు అదే పార్టీలో వుండి, మాట్లాడాను. అప్పుడు వినలేదు. ఎవరికి తలవొగ్గారు. మోచేతులు నీరు తాగారు. తెలంగాణ ఇచ్చామని ప్రకటించింది . రెండు సంవత్సరాలు గట్టిగా మాట్లాడాను. సీమాంధ్రనాయకులు జోరీగ లాగా చెవిలో ఊదారు. మూడు నాలుగు సంవత్సరాలుగా రోజుకు ఒక భిడ్డ చనిపోతుంటె, యాదిరెడ్డి చనిపోతే, వేణుగోపాలరెడ్డి చనిపోతే, ఏమి వ్రాశారు? నా నియోజకవర్గంలో భోజ్యానాయక్ చనిపోయరు, ఆటో డ్రైవర్ చనిపోయాడు. ఏమి వ్రాశారు. సోనియాగాంధిగారి పై గౌరవం వుంది. డిసెంబరు 9 తారీఖు తరువాత నోటికాడ బుక్కను ఎత్తుకు పొయారు అనే ఉద్దేశ్యంతో అనేక బిడ్డలు చనిపోయారు. దానికి నిరసనగా ఆ పార్టీలో వున్న నేను అనేక రకాలుగా పార్టీ, ప్రభుత్వం గురించి మాట్లాడాను. 1969లో, దళిత మహిళ, సదాలక్ష్మి అధికర పార్టీ, కాంగ్రెసు పార్టీ ఎం ఎల్ఎ పదవిని ఇడిచిపెట్టి తెలంగాణా జెండాను పట్టుకున్నది. ఇప్పటికి చరిత్రలో వుంది. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి. ఆనాడు సోనియాగాంధి దగ్గర వుండి గట్టిగా ప్రయత్నం చేస్తే , తెలంగాణా బిడ్డలు చనిపోయెవారు కాదు. సీమాంధ్ర వారు సోనియా గాంధి చెవిలో ఊదడంవల్ల చనిపోయారు. సోనియా గాంధిగారు నిజంగా, ఇచ్చినందుకు గౌరవిస్తాము. కేసిఆర్. గారు స్వయంగా పోయి వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఇప్పుడు కూడా సోనియా గాంధిగారంటె , మాకు గౌరవంవుంది . తప్పకుండా , ఇప్పటికి కూడా గౌరవమే. తెలంగాణా ఇవ్వడంలో ఆలస్యం అయినందుకు, నోటికాడ బుక్క తీసేసినందుకు, బిడ్డలు అనేక మంది బాధపడి ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. మీకు తెలుసు. బిడ్డలు చనిపోయినప్పుడు ఎవరు వ్రాశారో అందరికి తెలుసు. దయచేసి ఇవి వదిలేద్దాము . సోనియాగాంధిపై అపారమైన గౌరవం వుంది. కృతజ్ఞతాపూర్వకంగా ధన్యవాదాలు చెప్పుతున్నాము.

**MR. SPEAKER :- I am giving my ruling. I will expunge objectionable portion of the speech from records. Records** వెరిఫైచేసి, రికార్డుల నుంచి రిమూవ్ చేస్తానని సభకు హామి ఇస్తున్నా ను. **Now Short Discussion.**

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: వారు వీరు మాట్లాడడం వల్ల ఇబ్బంది పడుతున్నాము. ఇది

శాసనసభ. ఆరకంగా చేస్తే ఇబ్బంది అవుతుంది. తెలంగాణ ఆంధ్రా రెండు ప్రాంతాలుగా విడిపోవడం జరిగింది. తెలంగాణా జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వలేదు. శాసనసభ వ్యవహారాల మంత్రిగారున్నారు. ఈ రోజా పత్రికా విలేఖరులు వ్యక్తిగత కుటుంబాలను, మర్చిపోయి, వార్తలు సేకరిస్తువ్నారు . బాగా పని చేస్తున్నారు. తెలంగాణా, ఆంధ్రా రెండు ప్రాంతాలుగా విడిపోవడం జరిగింది. తలంగాణాలో జర్నలిస్టులకు హె ల్తు కార్డులు ఇవ్వలేదు. ప్రింటు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తెలంగాణా ఉద్యమంలో , రాజకీయ పార్టీల వార్తలు సేకరించారు. రాజకీయ పార్టీలు ఎ.సి గదుల్లో కూర్చుంటారు. వార్తల సేకరణ కొరకు పడికాపులు కాస్తు, కూర్చుంటారు. జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వడం జరగలేదు. వారికి హెల్తు కార్డులు ఇవ్వడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇళ్ల ప్లాట్లు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఈఖిఇ, గ్రూపు 2 ఞ్టాజీజజీఛ్టిజీఞ్తా రాక తెలంగాణనిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. దయచేసి, తక్షణమే ఈఖిఇ విడుదలచేసి, నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మంత్రిగారిని సమాధానం చెప్పాలని కోరుచున్నాను. మీకు సహకరిస్తున్నాము. నాగార్జునసాగర్ ఎడమ కాలువ గురించి నాకు జవాబు చెప్పాలి. ఎం ఎల్ ఎ మిటింగుకు కూడా చెప్పలేదు. మంత్రిగారు ఆలోచన చేస్తామని చెప్ప కుండా జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలి. ఈఖిఇ ఞ్టాజీజజీఛ్టిజీఞ్తా విడుదల చేయాలి.

**12.15 మ.** ఇది ఒక నియోజకవర్గానికి సంబంధించిన సమస్య కాదు, మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్ట్‌లందరి సమస్య. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత డిఎస్సి నోటిఫికేషన్ విడుదల కాకపోవడం వలన చాలామంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా హోమ్‌గార్డులకు సంబంధించిన విషయంమైన గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు కూడా మాట్లాడం జరిగింది. హోమ్ మినిస్టర్ గారు ఈ విషయంపై ఎమ్మెల్యేలతో మాట్లాడి పరిష్కరించవలసిన అవసరం ఉంది. పోలిస్ కానిస్టేబుల్స్ విషయంలో కూడా వేతనాలు పెంచే విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

వరంగల్ రేంజ్‌లో సి.ఐ లకు డిఎస్పీలుగా ప్రమోషన్ ఇచ్చే విషయంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్ రావుః అధ్యక్షా, గౌరవసభ్యులు ఎస్.వీరయ్య గారు తనకు ఇచ్చిన అవకాశాన్ని చాలా చక్కగా ఉపయోగించుకున్నారు. **స్పీకర్ గారు ఇటు వైపేమో చూడటం లేదు.** జీరో అవర్‌లో మామూలుగా ఒక ప్రశ్ననే అడుగుతారు కానీ వారు 5 ప్రశ్నలను వారి సభ్యులందరి తరువున అడిగినట్టుగా అడగడం జరిగింది. వారడిగిన విషయంలో న్యాయం ఉంది, నేనేమి డిస్ప్యూట్ చేయడం లేదు. జర్నలిస్టుల కోసం బడ్జెట్‌లో మొట్టమొదటి సారిగా నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గారు. ఈ దేశంలో, ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి చక్కని హెల్త్ పాలసీని ప్రభుత్వ ఉద్యోగులకు తీసుకువచ్చిన విధంగా జర్నలిస్టుల విషయంలో కూడా అటువంటి హెల్త్‌పాలసీని తేవడానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు అనేక విషయాలు చెప్పారు. వాటన్నింటిని నోట్ చేసుకున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ విషయంలో కూడా అతి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

(అంతరాయం)

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని స్పీకర్ గారిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ః నేను రూలింగ్ ఇచ్చిన తరువాత మట్లాడిచ్చే అవకాశం ఉండదు.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, తెలంగాణా విషయంలో 9 సంవత్సరములు ముళ్ల కంచెల నిర్బంధాల మధ్యలో ఉద్యమం జరిగింది.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి మాకు మాట్లాడడానికి ఒక అవకాశం ఇవ్వాలని స్పీకర్ గారిని కోరారు.)

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డిః 2004లో ఒకవేళ టిఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకున్నప్పుడు ఆ రోజు కండువాలు మార్చుకున్నప్పుడు కాంగ్రెస్ వాళ్లు నిజంగా తెలంగాణా ఇచ్చినారనుకోవచ్చు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఏదైతే చెబుతున్నాదో అది పూర్తిగా అన్యాయం. ఈ రోజు 1200 మంది బిడ్డలు ఈ రోజు వందల, వేలాది మంది సమక్షంలో టివిల, కెమెరాల ముందు పెట్రోల్ పోసుకొని తగలబడుతూ, ఆ మంటల్లో మాంసం ముద్దలు రాలి భూమి మీద పడుతుంటే జై తెలంగాణా నినాదాలు ఇచ్చి చనిపోయారు. ఆ రోజు వందలాది మంది చనిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా? కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ఏ రకంగా సోనియాగాంధీ ఇచ్చినారు అని మాట్లాడు తున్నారు సోనియా గాంధీ ఇవ్వలేదు.

ఈరోజు తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టిని దంచి తెలంగాణా తెచ్చుకున్నారు. తప్ప కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రేమతో ఇవ్వలేదు అధ్యక్షా, దింపుడు గాళ్ల ముందు ఏదైతే తెలంగాణాలో లాభం జరుగుతుందని ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇచ్చింది తప్ప, తెలంగాణా ప్రజల మీద ప్రేమ కాదు అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ 1969 సంవత్సరంలో 369 మంది తెలంగాణా బిడ్డలను పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపింది. ఈ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా విషయంలో ఎంతో నిర్బంధం పెట్టింది.1900 మంది బిడ్డలు పాడెకట్టడానికి కారణం ఈ కాంగ్రెస్ పార్టీ.1900 మంది బిడ్డల పాడె కట్టింది ఈ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా విషయంలో ............

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి మాకు మాట్లాడడానికి ఒక అవకాశం ఇవ్వాలని స్పీకర్ గారిని కోరారు.)

శ్రీ టి.హరీశ్ రావుః గౌరవసభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 12:20 PM)

1.30 మ. (The House re-assembled at 1.39 P.M and the Hon'ble Speaker was in the Chair.)

(The Hon'ble Members belonging to Congress Party rose in their seats.)

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అధ్యక్షా, ......

మిస్టర్ స్పీకర్ః ఫస్ట్ రెజల్యూషన్ చెప్పనివ్వండి. తరువాత మీకు తప్పకుండా మైకు ఇస్తామని చెబుతున్నాము. I am assuring that you will be given mike.

## ప్రభుత్వ తీర్మానము

### POLICY OF CATEGORIZATION OF SCHEDULED CASTES TO ENSURE EQUITABLE DISTRIBUTION OF STATUTORY BENEFITS AS PER THEIR POPULATION AND THEIR RELATIVE BACKWARDNESS AND NECESSARY AMENDMENT TO THE CONSTITUTION OF INDIA

Dr. T. RAJAIAH: Sir, I beg to move:

"That this House supports the policy of categorization of Scheduled Castes to ensure equitable distribution of statutory benefits as per their population and their relative backwardness and resolves to request the Government of India to bring in necessary amendment to the Constitution of India to give effect to the same."

MR. SPEAKER: Resolution moved. The question is:

"That this House supports the policy of categorization of Scheduled Castes to ensure equitable distribution of statutory benefits as per their population and their relative backwardness and resolves to request the Government of India to bring in necessary amendment to the Constitution of India to give effect to the same."

(Pause)

The motion was adopted and the Resolution was passed.

## సభా కార్యక్రమము

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా , ఈ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు కర్త, కర్మ, క్రియ అన్నీ అయి ఇచ్చిన సోనియాగాంధీ గురించి చేసిన వ్యాఖ్యల గురించి నేను గతంలో కూడా చెప్పాను. సభలో కొద్దిమంది వ్యక్తులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రఏర్పాటు కోరుకునే అందరి మనసులను గాయపరిచారు. వారి మాటల వల్ల తెలంగాణా రాష్ట్రఏర్పాటు కోసం బలిదానాలు చేసిన వారి మనసులు ఘోషిస్తాయి. ఎవరైతే సోనియాగాంధీపై నిందాపూర్వక వ్యాఖ్యలు చేశారో వారు క్షమాపణలు చెప్పాలి, ఆ మాటలను తొలగించాలని కూడా కోరుతున్నాను. కిషన్ రెడ్డిగారు సోనియాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. సోనియాగాంధీ గురించి తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు. నైతిక హక్కు అంతకంటే లేదు. యావత్ తెలంగాణా రాష్ట్రం అంతా అగ్గిలా కాలిపోతూ ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మంత్రులు, శాసనసభ్యులు తెలంగాణా కోసం రాజీనామాలు చేసి త్యాగాలు చేసిన సందర్భంలో అప్పుడు సభలో ఉన్న కిషన్‌రెడ్డిగారు కనీసం రాజీనామా చేయకుండా ఎక్కడికో పారిపోయిన వ్యక్తి, కాంగ్రెస్ గురించి మాట్లాడడం బాగాలేదు. ఒకనాడు బిజెపి పార్టీ కాకినాడలో జరిగిన సమావేశంలో ఒక ఓటుకు రెండు రాష్ట్రాలు అని తీర్మానం చేయడం జరిగింది. ఆ విధంగా తీర్మానం చేసి అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి పార్టీ ఏమి చేసిందో అందరికీ తెలుసు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాష్ట్రాలు ఇచ్చి తెలంగాణా గురించి కనీసం ఊసు కూడా ఎత్తలేదు. కిషన్ రెడ్డిగారు సభలోకి వచ్చి క్షమాపణలు చెప్పాలి.

టిఆర్ఎస్ పార్టీ వారు మాట్లాడినప్పుడల్లా తెలంగాణా రాష్ట్రం తమ ద్వారానే వచ్చిందని, తమ వల్లనే సాధ్యమైందని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణా రాష్ట్రం మీ వల్ల రాలేదు. నిజంగా అది మీ విజయమని భావిస్తే అది చాలా పొరపాటు.

(అధికార పక్షం నుండి అంతరాయం)

తెలంగాణా ఇచ్చింది సోనియాగాంధీ, తెలంగాణా రాష్ట్రఏర్పాటు కోసం సోనియాగాంధీ చేసిన త్యాగాన్ని మరచిపోయి అనేక సందర్భాలలో మీరు చెప్పిన మాటలు గుర్తు చేస్తున్నాను. అనేక సందర్భాలలో తెలంగాణా ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని చెప్పిన మాటలు మరచిపోయారు. అధికార దురహంకారంతో మాట్లాడుతున్నారు.

1.45 మ. అధ్యక్షా, నిన్న కాక మొన్న చెప్పారు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

డా.టి.రాజయ్య : అధ్యక్షా, నేను ఒకటికి పదిసార్లు చెప్పడం జరిగింది. శ్రీమతి సోనియాగాంధీ గారంటే అపారమైన గౌరవం ఉంది. ఒకవేళ, రికార్డులలో అభ్యంతరకమైన వ్యాఖ్యలుంటే మీరు పరిశీలించి, తొలగించాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, రాజయ్య గారు చాలా స్పష్టంగా చెప్పారు కాబట్టి ఇంక రాద్ధాంతం వద్దని నేను గౌరవసభ్యులు విక్రమార్క గారికి మనవిచేస్తున్నాను. ఇంపార్టెంట్ సబ్జెక్ట్ అయిన వాటర్‌గ్రిడ్‌పై చర్చ జరుపుకుందాం. Please, let us start discussion on Water Grid. ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. కోఆపరేట్ చేయమని కోరుతున్నాను. At the same time, నేను స్పీకర్ గారిని కోరేదేమిటంటే, వారు మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ పదాలేమైనా ఉన్నా, ఇతర సభ్యులు మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ పదాలేమైనా ఉన్నా వాటిని తొలగిస్తూ రికార్డులను సెట్ చేయమని అంటున్నాను. వాటర్‌గ్రిడ్ పై షార్ట్ డిస్కషన్ ఉంది. దయచేసి సహకరించండి. ప్రజలకు తాగడానికి మంచినీరు కావాలి. ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. నిన్న కూడా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంటింటికి నల్లాలు పెట్టి నాలుగేళ్లలో అందరికీ మంచినీళ్లు ఇస్తామని చెప్పారు. లేకపోతే ఓట్లు అడగమని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో చెప్పని విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ విషయమై చర్చ జరగాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజలకు మంచినీళ్లిచ్చే విషయమై మాట్లాడు

కుందామా లేక ఒకరిపై ఒకరు బురదజల్లుకునే విషయాలు మాట్లాడదామా? ఏదో ఒక చోట మనం ఫుల్‌స్టాప్ పెట్టాలి. ప్రజలకు మంచినీళ్లిచ్చే కార్యక్రమం పైన మాట్లాడదాము. గిరిజన గోండు గూడేలలో, లంబాడి తాండాలలోని ప్రజలు మనకు మంచినీళ్లు వస్తాయని ఎదురుచూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. బయట తప్పుడు ఆరోపణలు చేస్తూ, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాటిపై క్లారిఫై చేసి ఏ విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలో ప్రభుత్వం చెప్పడానికి సిద్ధంగా ఉంది. మీ నియోజకవర్గాలలో ఎక్కడైనా నీళ్లు రాకపోతే ఆ వివరాలు చెప్పండి. ఏ విధంగా చేస్తే బాగుంటుందో చెబితే, ఆ సూచనలను మేము పరిగణలోకి తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. భట్టి విక్రమార్క గారూ, మీ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో కూడా తాగునీరిచ్చే కార్యక్రమం ఇది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలైనా మంచినీళ్లు లేని పరిస్థితి ఉంది. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఏ విధంగా ఉందో, రైట్ టు హ్యావ్ సేఫ్ డ్రింకింగ్ వాటర్ కూడా ఆ విధంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. ఒక మంచి అంశంపైన మాట్లాడుకుందాం. ఇప్పుడే ఒక తీర్మానం చేసుకున్నాము. మీరు కోఆపరేట్ చేశారు. ఎస్‌సి వర్గీకరణపై మంచి తీర్మానాన్ని చేసి కేంద్రప్రభుత్వానికి పంపిస్తున్నాం. వాటర్‌గ్రిడ్ పైన మీ విలువైన సూచనలిచ్చి, మీకున్న మంచి అనుభవాన్ని అందించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

MR. SPEAKER: No, No. Let us take up another issue which is more important. I don't allow anybody to speak. Please resume your seats.

(At that point of time the Hon'ble Members belonging to BJP entered the Well of the House and sat there.)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మా కాంగ్రెస్ సభ్యులను, బీజేపి నాయకులను నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపట్టింది. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. ప్రజలకు మంచినీళ్లు రావడం మీకు ఇష్టం లేదా, చెరువులు పునరుద్ధరణ చేయడం మీకిష్టం లేదా? ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మీరు ఓర్వ లేకపోతున్నారని ప్రజలు భావిస్తారు.మీకిష్టం లేదా? మీ నియోజకవర్గాలకు మంచి నీళ్లు వద్దా? మంచి నీళ్లు ఇస్తాం. ఊరూరికి, ఇంటింటికీ నల్లా పెట్టి మంచినీళ్లిచ్చే కార్యక్రమం చేస్తాం, చర్చించండి, మీ సూచనలు చెప్పండి అంటే మంచి నీళ్లు వద్దంటున్నారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? రేపటి నుండి ఈ కార్యక్రమం స్టార్ట్ అవుతుంది. ఈరోజు చివరి రోజు. మీ విలువైన సూచనలను తీసుకోడం కోసం, ఈ కార్యక్రమంపై చర్చించాలని మేము ఈరోజు అజెండాలో పెట్టాం. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. నేను ప్రజల పక్షాన రెండు చేతులూ జోడించి కాంగ్రెస్, బీజేపీ సభ్యులను కోరుతున్నాను, వాటర్‌గ్రిడ్ పైన, చెరువుల పునరుద్ధరణపైన చర్చిద్దాము.

MR. SPEAKER: Please resume your seats.

(Interruptions unabated)

The Statistics are placed on the Table of the House.

## మొదటి శాసనసభ రెండవ సమావేశపు

## గణాంక వివరముల పట్టిక

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | : | 19 |
| 2. | No. of Hours for which the Assembly worked: | | :88 Hrs & 06 Min. |
| 3. | No. of Starred Questions answered orally | : | 123 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | : | 50 |
| 5. | No. of Statements made on Calling Attentions | : | 3 |
| 6. | No. supplementaries answered | : | 104 |
| 7. | No. of statements made under Rule 344 | : | 3 |
| 8. | No. of answers to Starred Questions placed on the the Table of the House on 29.11.2014 | : | 61 |
| 9. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 29.11.2014 | : | 6 |
| 10. | No. of answers to SNQs placed on the Table of the House: on 29.11.20-14 | : | 6 |
| 11. | No. of Speeches made by the Members | : | 117 |
| 12. | No. of Statements made by the Ministers | : | 3 |
| 13. | No. of Government Resolutions adopted | : | 6 |
| 14. | No. of Bills Introduced | : | 3 |
| 15. | No. of Bills Passed | : | 3 |
| 16. | No. of Short Discussions discussed | : | 2 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 29.11.2014

| | | |
|---|---|---|
| 1. Telangana Rashtra Samithi | : | 63 |
| 2. Indian National Congress | : | 21 |
| 3. Telugu Desam Party | : | 15 |
| 4. All India Majlis Ittehad-Ul-Muslimeen | : | 7 |
| 5. Bharatiya Janata Party | : | 5 |
| 6. Y.S.R. Congress Party | : | 3 |
| 7. Bahujan Samajwadi Party | : | 2 |
| 8. Communist Party of India | : | 1 |
| 9. Communist Party of India (Marxists) | : | 1 |
| 10. Independent | : | 1 |
| 11. Nominated | : | 1 |
| TOTAL | : | 120 |

MR. SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned sine die at 1.50 PM)

—XX—

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana  Legislative Council and
printed at the Assembly Press, Public Garden’s,
Hyderabad.”